# నీదు పదయుగమే

రాగం: మధువర్షిణి తాళం: ఆది

పల్లవి: నీదు పదయుగమే, శరణమని
నేను తలచెద దేవీ! గౌరీ!

అ.ప: మనసున కలతలు వీగిపోగా
బ్రతుకున శుభములు సాగిరాగా
తలపుల సొగసులు వాగైసాగా

చరణం:

1. మాయలు మనసున మాడీపోగా
నీ పదగరిమలు జోడైరాగా
ఎడదయు చెలిమికి గూడే కాగా
గురుపద నిరతియు నీడై ఊగా
అనుదిన జపములు తోడై మూగా

2. జగముల నెటుగన శ్రీచక్రంబే
మిలమిల మెరయుచు మాకై వెల్గా
ఆ నవ వరణల పూజావేళా
మా మతి గృహముల పూలే రాలా
సచిదానందపు తేనే పొంగా